

ప్రారంభమైన పెద్దగట్టు జాతర

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 362 మంగళవారం 18 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## కొత్త సీఈసీ కోసం
# కేంద్రం కసరత్తులు

**రాజీవ్ కుమార్ పదవీవిరమణ...**

**కొత్త సీఈసీ కోసం ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశం**

**నేటితో ముగియనున్న సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం**

**అభ్యంతరం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకత్వం**

ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):
కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ రేపు (ఫిబ్రవరి 18) పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో, నూతన సీఈసీ ఎంపిక కోసం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం రాహుల్ గాంధీ ఓ కీలక నోట్ సమర్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ ఎన్నిక కోసం రూపొందించిన చట్టం అంశం సుప్రీం కోర్టులో విచారణలో ఉందని, ఇలాంటి సమయంలో నేడు ఈ సమావేశం నిర్వహించకుండా ఉంటే బాగుండేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పుడంత పట్టుదలకు పోవాల్సిన అవసరం ఏముందని, సుప్రీం కోర్టు నిర్ణయం వచ్చే వరకు ఆగితే బాగుండేదని అభిప్రాయపడ్డారు

మిగతాది 2లో...

## తొక్కిసలాట ఘటనతో రైల్వేశాఖ అప్రమత్తం

**రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్**



2లో.

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

2లో.

**ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్**

**మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం**



# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు.

**క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి**

**అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు**

**ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు**

**అక్రమార్కులపై చర్యలకు ఆదేశం**

**ఇసుక అక్రమాలపై సిఎం రేవంత్ సమీక్ష**



**హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):**
ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి.. రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

మిగతాది 2లో...

## కోడ్ లేని జిల్లాల్లో వెంటనే కొత్త రేషన్‌కార్డులు

**ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు**

**అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్**



2లో.

# కారణజన్ముడు కేసీఆర్

**కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్**

**ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం**

**దండలు మార్చుకున్నకెసిఆర్ దంపతులు**

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):
కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.మిగతాది 2లో...



## కులగణను పక్కదారి పట్టించే యత్నాలు

**రాహుల్ కులం పేరుతో బిజెపి వ్యర్థ రాజకీయం బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క**



2లో.

## ఢిల్లీ బీజేఎల్పీ సమవేశం 19కి వాయిదా

**సిఎం ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు**



2లో.



## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

**ముస్లింలను తొలగిస్తేనే బిజెపి ఆమోదిస్తుంది కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ**

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):
కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? అని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని, ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో.. తెలియదని, ఐఏఎస్ లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా అని బండి సంజయ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందని, కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్.. మేధావులారా?. బాకీల సర్కార్ ను బండకేసి బాదండి.. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఇకపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీనే.. ఓట్లు అడిగే బీజేపీకే ఉంది.. ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే.మిగతాది 2లో...

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607 తెలుగు దిన పత్రిక

## కొత్త సీఈసీ కోసం కేంద్రం కసరత్తులు

(మొదటి పేజీ తరువాయి)

కాగా, ఈ అంశంలో సుప్రీంకోర్టు ఫిబ్రవరి 22న వాదనలు విననుంది. సీఈసీ ఎంపిక ప్రక్రియను వాయిదా వేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. సీఈసీ నియామకంపై అత్యున్నత న్యాయస్థానం ఎలాంటి స్టే విధించనందున, ప్రధాని మోదీ నేతృత్వంలోని కమిటీకి మార్గం సుగమం అయిందని ఆ వర్గాలు తెలిపాయి. కోర్టు న్యాయపరమైన అభిప్రాయం కోరడంతో, కోర్టు కోరిన వివరాలు సమర్పించడం జరిగాయని... సీఈసీ ఎంపికకు ఎలాంటి అడ్డంకులు లేవని కేంద్రం భావిస్తోందని పేర్కొన్నాయి.అటు, నూతన సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకంపై రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేస్తారని తెలుస్తోంది.

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

### ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్

### మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది.  ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరుతూ విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని  సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.  ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం  ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## తొక్కిసలాట ఘటనతో రైల్వేశాఖ అప్రమత్తం

### రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్

న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): దేశ రాజధానిలోని న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో గత శనివారం జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని తీవ్రంగా కలచివేసింది. కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే ప్రయాణికులు పోటెత్తడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు వద్ద, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్లలో  రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్‌ను ఏర్పాటుచేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా అత్యధిక ట్రాఫిక్ ఉండే 60 రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు శాశ్వత హోల్డింగ్ ప్రాంతాలను నిర్మించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. అంతేగాక, రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేధను వినియోగించనున్నట్లు సదరు కథనాలు వెల్లడించాయి. దీనిపై అవగాహన కల్పించేందుకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారట. ఈ హోల్డింగ్ ఏరియాల వద్దకు ప్రయాణికులు వెళ్లేందుకు వీలుగా సెపరేటర్లు, గుర్తులు ఏర్పాటుచేయనున్నట్లు తెలుస్తోంది. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో గత శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో 18 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కుంభమేళాకు వెళ్లే వారితో రైల్వేస్టేషన్‌లోని 14, 15వ ఎ÷-లాట్‌ఫాంలు కిక్కిరిసిపోయి ఉన్నాయి. 14వ నంబరు ప్లాట్‌ఫాం పైకి ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రావాల్సిఉంది. అదే సమయంలో ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు 12వ నంబరు ప్లాట్‌ఫాంపైకి వస్తోందని రైల్వేస్టేషన్‌లో ప్రకటన వెలువడిందని, దీంతో ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ అదే అనుకొని జనమంతా 12వ నంబరు ప్లాట్‌ఫాం పైకి వెళ్లాలని ఒక్కసారిగా తోసుకుంటూ వచ్చారు. అదే సమయంలో 14వ నంబరు ఎ÷-లాట్‌ఫాం పైకి భారీగా వస్తున్న జనం జారి వారిపై పడటంతో తొక్కిసలాట జరిగిందని రైల్వే బోర్డు సమాచార విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై రైల్వేశాఖ ఉన్నతస్థాయి దర్యాప్తు చేపట్టింది.

## ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

### తెలంగాణ టు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు 10శాతం రాయితీ

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే.  ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లల్లో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళ్తుంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.

### మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71 వసంతంలోకి అడుగుట్టారు.. కేసీఆర్ పుట్టినరోజు సదర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా.. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు కూడా పెద్ద ఎత్తున కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్నారు. అయితే.. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఎక్స్‌లో బర్త్‌డే విషెస్ చెబుతూ పోస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసేవలో నిమగ్నం కావాలని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# కోడ్ లేని జిల్లాల్లో వెంటనే కొత్త రేషన్‌కార్డులు

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):
%రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదకుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. సోమవారం పౌరసరఫరాల శాఖపై సీఎం పౌరసరఫరాల శాఖ మంతి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డుల డిమాండ్, రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు సంబంధించిన అంశాలపై సీఎం అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఆయా జిల్లాల్లో కొత్త కార్డులు



ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి రూపొందించిన డిజైన్లను సీఎం పరిశీలించారు. ప్రజా పాలనలో వచ్చిన అర్జీలు,కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డుల కోసం జనం రద్దీ ఎందుకు ఉంటుందని సీఎం అధికారులను ప్రశ్నించారు. దానికి ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటవెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# కులగణను పక్కదారి పట్టించే యత్నాలు

### రాహుల్ కులం పేరుతో బిజెపి వ్యర్థ రాజకీయం  బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):
లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్  వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు



రాహుల్ గాంధీని టా÷-గ్గ÷ట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని
చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. ఆదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోంద న్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఢిల్లీ బీజేఎల్పీ సమవేశం 19కి వాయిదా

### సిఎం ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు




**న్యూఢిల్లీ**ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):
ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సిఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు వచ్చినా సిఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో  మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు.  ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢిల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది

## కులగణన సర్వేను ఉపయోగించుకోండి

### మరోమారు కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):
కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ప్రజలకు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని, తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఒ కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని పొన్నం సూచించారు. ఆ÷-లైన్ లో నమోదు చేసుకునే వారు కులగణన కోసం ఇక్కడ క్లిక్ చేయాలని సూచించారు, కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొని  అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలన్నారు. ఎక్కడెక్కడ కుల సర్వేలో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## కారణజన్ముడు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా  ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు  భారీగా తరలివచ్చారు.  ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు  కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం,  ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.  హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు.  మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఏనాడైనా టీచర్లు, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ కొట్లాడిందా అని అన్నారు. ..బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది.. కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది,.. క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు.. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదన్నారు.  ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?.. మేధావులారా?. కాంగ్రెస్ ను ఓడించండి? బీజేపిని గెలిపించండి' అని బండి సంజయ్ అన్నారు.

## పేరువంచలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



కల్లూరు/ఫిబ్రవరి17(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండలం పేరువంచ గ్రామం పంచాయతీ లో సోమవారం తెలంగాణా తెలంగాణా తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకల సందర్భంగా అంకిరెడ్డి వెంకట రెడ్డి యూత్ ఆధ్వర్యంలో మట్టేల రవీందర్ అధ్యక్షతన కేక్ కట్ చేసి స్వీట్ మిథయి పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ బి ఆర్ స్ పార్టీ కార్యదర్శి పప్పుల. రామ్ ప్రసాద్, రామారావు,వంశీ రెడ్డి, వికాస్ రెడ్డి, గొల్లమందల చిన్ను, గద్దల రాజా, వాసం మహేష్. బి ఆర్ యస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన సందర్భంగా శివాలయంలో పూజలు



రాయపర్తి/ ఫిబ్రవరి17 (జర్నలిస్ట్ వార్త):భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిన చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, ప్రధాన కార్యదర్శి చందు రాము యాదవ్,నాయకులు బందెల బాలరాజు,ఉబ్బని సింహాద్రి, చిన్నల ఉప్పలయ్య,చందు సతీష్,సంకినేని ఎల్లస్వామి,గారే బాబు, గారే వెంకన్న,గారే సమ్మయ్య,గుగులోతు దేవా, గారే విష్ణు, గారే యాకుబ్,తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

తల్లాడ/ఫిబ్రవరి17(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఇంత స్వేచ్ఛ, స్వచ్ఛ వాతావరణంలో ఉందంటే కేవలం కెసిఆర్ అఖంటిత సంకల్పం మాత్రమేనన్నారు. ప్రజా సంక్షేమం కోసం వినూత్నమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు.ఆయన ఆశయ సాధనలోనే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గాన్ని మరింత ప్రగతి పదంలో నడిపించి ప్రగతిని మరింత ప్రజలకు పరిచయం చేశాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి దగ్గిదేవర వెంకట్ లాల్, నాయకులు బద్దం కోటిరెడ్డి, జి వి ఆర్, కేతినేని చలపతి రావు,వజ్రాల రామిరెడ్డి,కోడూరు వీర కృష్ణ,కటిక నరసింహారావు, కాంపాటి జమలయ్య, నరసింహారావు,దగ్గుల రాజశేఖర్ రెడ్డి,రేగళ్ల సత్యం, నాయుడు శీను,నాగిరెడ్డి,సంఘసాని శీను,తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే
# బిఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలు


### -విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అసభ్యంగ ప్రవర్తించినందుకే కేసు నమోదు.



రాయపర్తి/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త,):
రాజకీయ ఉనికి కోసమే టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి లపై సత్య ఆరోపణలు చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మండల అధ్యక్షుడు ఈదుల కమిటీ రవీందర్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈనెల 13న మైలారం గ్రామంలో దుర్గమ్మ,మారమ్మ గ్రామ దేవతల ఉత్సవాల సందర్భంగా బీ.ఆర్.ఎస్ .పార్టీ నాయకులు,విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులపై దురుసుగా ప్రవర్తించగా వారిపై పోలీసులు కేసు నమోదు చేశారని, కానీ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.గ్రామంలోని ఆలయానికి వస్తున్న ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి వాహనాన్ని బీ.ఆర్.ఎస్ ఆకతాయిలు, అడ్డుకొని ఎమ్మెల్యే పైన భౌతిక దాడికి దిగాలని ప్రయత్నించగా పోలీస్ అధికారులు అదుపు చేస్తున్న సందర్భంలో విధి నిర్వహణలో ఉన్న,పోలీస్ అధికారులపై బిఆర్ఎస్ కార్యకర్తలు అసభ్య%శీ%గా ప్రవర్తిచడంతో, పోలీస్ అధికారులు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. రాజకీయ ఉనికి కోసమే టిఆర్ఎస్ నాయకులు, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ నాయకుల పై నమోదైన కేసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని వారు అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని వారికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య,మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, మండల ముఖ్య నాయకులు ఊళ్ళేంగుల యాదగిరి,మునావత్ రవి నాయక్,ఐరెడ్డి రెడ్డీ ఎల్లా రేడ్డి,మచ్చ రమేష్,లేతకుల రత్నాకర్ రెడ్డి,చెవ్వ కాశినాధం,చిర్ర శ్రీధర్,దేదావత్ రామ నాయక్,బాన్సా నాయక్,మునావత్ మోహన్ నాయక్,దూరశెట్టి రాజు,సక్రు నాయక్,గుగులోత్ వెంకన్న,చిర్ర రాములు,బచ్చలి యాకయ్య,పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## కల్లూరులో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





కల్లూరు/ఫిబ్రవరి17(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్ర సాదికుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు సోమవారం కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేశారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్ మాజీ ఎంపీపీ బీరవెల్లి రఘు లు మాట్లాడుతూ, కెసిఆర్ ప్రాణాలకు తెగించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి , ప్రపంచ చిత్రపటంలోనే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తేచ్చారనీ కొనియాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అసెంబ్లీ ఎన్నికలలో, ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అందుకు నాయకులు కార్యకర్తలు, చిత్తశుద్ధితో పనిచేసి, మరలా మన సత్తుపల్లి నియోజకవర్గంలో సండ్ర వెంకట వీరయ్య గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర పార్టీ రూపొందించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ ఎంపీపీ బీరవెల్లి రఘు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, మాజీ జడ్పిటిసిలు మేకల కృష్ణ, జర్పుల లీలావతి,మండల పార్టీ సీనియర్ నాయకులు , బొక్క వెంకటేశ్వర్లు, షరాబు వెంకటేశ్వరావు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, ఉబ్బన వెంకటరత్నం, సోషల్ మీడియా మండల కన్వీనర్ సిహెచ్ కిరణ్ కుమార్, సయ్యద్. రావుఫ్ మాజీ గ్రామ సర్పంచులు రాయి సూర్యనారాయణ,నందిగాం ప్రసాద్, కుక్క అంజన్ రావు, గొల్లమందల ప్రసాద్, జక్కంపూడి కిషోర్, నామ రాధమ్మ వెంకటేశ్వరరావు, గంగవరపు శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర జములయ్య, వల్లభనేని రవి, పెద్ద బోయిన, నారాయణరావు,వాసిన నారాయణరావు, నేపాల్ కృష్ణ, బానోత్ లక్ష్మణ్, బీరవెల్లి పురుషోత్తం, కల్లూరు వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, రమేష్, రాంబాబు, నాయకులు పాలడుగు శంకర్రావు, యువజన నాయకులు మౌర్య, ఇర్ఫాన్, ఎర్ర బంజర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం దర్గాలో నిజానికి
# ఏం జరుగుతోంది?

- వక్ఫ్ బోర్డులో ఇన్స్పెక్టర్ పై గ్రామస్తుల పిర్యాదు
- దర్గా డెవలప్మెంట్ చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి
- చర్యలు చేపడతామన్న చైర్మన్ అజ్మతుల్ల ఉల్లా

**పర్వతగిరి/ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం షరీఫ్ దర్గా గ్రామస్తులు సోమవారం హుస్సేన్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్ల ఉల్లా కి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.
అన్నారం షరీఫ్ దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటారు. అలాంటి దర్గా సంవత్సరాల తరబడి ఎలాంటి అభివృద్ధికి నోసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మకంతో దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, నిర్వాహకులెవరూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని ఇన్స్పెక్టర్ పై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో వక్ఫ్ బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించి, దర్గా నుంచి వచ్చే ఆదాయంలో 30 శాతం దుర్గా డెవలప్మెంట్ కోసం వినియోగించేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు వారికి హామీ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో లునవత్ బిక్ష్ నాయక్, ఈరగని మనోహర్, గుండ సాయిలు, ఈరగని అఖిల్, గడిపల్లి రాజబాబు, బుక్య వెంకన్న ఉన్నారు.

### తలనీలాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో భద్రపరిచాం : వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్



పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ యాకుబ్ షావలీ బాబా దర్గా కళ్యాణకట్టలో తలనీలాలు మాయమన్న సంధర్భంపై వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్ సోషల్ మీడియాలో స్పందించారు. గ్రామస్తులు ఆరోపిస్తున్నట్లు తలనీలాలు మాయంలో ఎలాంటి నిజాలు లేవన్నారు. పూర్తిగా తలపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని పేర్కొన్నారు. తలనీలాలు ఎవరు తిసుకుపోలేదని వక్ఫ్ బోర్డ్ ఆధీనంలోని సిసి కెమెరాల పర్యవేక్షణలో భద్రపరిచామని వివరించారు. తల నీలాలు కొంతమేరకు అమ్మకం చేసి, వక్ఫ్ బోర్డ్ లో జమ చేయడం జరిగిందని తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా తెలిసి, తెలియని అవాస్తవాలు ఇంకోసారి ప్రచారం చేయొద్దని హెచ్చరించారు.

### ఫిర్యాదులో ఏముంది?

అన్నారం షరీఫ్ గ్రామస్తులు కలిసి ఫిర్యాదు ద్వారా దర్గా డెవలప్మెంట్ చేయాలని కోరినట్లు సమాచారం. ఇంతలో సోషల్ మీడియా ద్వారా ఇన్స్పెక్టర్ రియాజ్ స్పందించడం మండల ప్రజల్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అసలు వక్ఫ్ బోర్డులో చేసిన ఫిర్యాదులో ఏముంది? తలనీలాలు అనే అంశంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలు




పర్వతగిరి/ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో కెసిఆర్ 71 వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి ఆదేశాల మేరకు
భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి కేక్, పండ్ల పంపిణీ చేపట్టి ఉద్యమ నాయకునికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ యం. మనోజ్ కుమార్ గౌడ్, మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ మట్టపల్లి చిన్నమాధవరావు, మాజీ సర్పంచ్ లు, చింతపట్ల మాలతీ సోమేశ్వర్ రావు, సోమారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ షబ్బీర్,వడ్లకొండ మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్,బోట్ల కిష్టయ్య మాజీ కిష్టయ్య,బరిగేలా విజయ మహిళా మండల అధ్యక్షురాలు,నెక్కొండ ఉప సర్పంచులు దర్నోజు దేవేందర్,హ్యాట్య తండా మాజీ ఉప సర్పంచ్, చింతల శ్రీనివాస్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు, బూర శ్యామ్ మండల యూత్ అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు చౌటపల్లి మట్టపల్లి వంశీ రావు, అన్నారం బూర యాకయ్య, దాడి సదానందం వడ్లకొండ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు జీడీ గట్టయ్య,బోట్ల భాస్కర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ డబ్బేట నరేష్, రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

**- హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ**

**- కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన గులాబీ శ్రేణులు**



వర్ధన్నపేట/ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండల ఇల్లంద గ్రామ శివారులోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న రోగులకు కేసీఆర్ జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్ లో కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి గులాబీ శ్రేణులంతా నోరు తీపి చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతగానో పరితపించి, తొలి ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన నాయకులు కెసిఆర్ జన్మదినం వేడుకల సందర్భంగా వర్ధన్నపేట మండల పరిధిలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అందమైన అప్పారావు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యవర్గాలకు చెందిన సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో భాగస్వామ్యం వహించారు.





# 'ఓ లింగ ఓ లింగా'

## నామస్మరణతో ప్రారంభమైన పెద్దగట్టు జాతర

**ఎటుచూసినా జనసంద్రం...**

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు**

**ఈనెల 20 వరకు ట్రాఫిక్ మళ్లింపు : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి**



సూర్యాపేట,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు. గా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

# పోలీసులకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదితో కలిసి వచ్చిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మొయినాబాద్ పోలీసులకు సోమవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. కోడి పందాలు ఆడించిన ఫామ్ హౌస్ తనదేనని 2023 వర్రా రమేష్ కుమార్ రెడ్డికి లీజ్‌కు ఇచ్చినట్లు పోచంపల్లి పేర్కొన్నారు. రమేష్ కుమార్‌తో పాటు మరొకరి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. లీజ్ పత్రాలను కూడా పోలీసులకు అందజేశారు పోచంపల్లి. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కోడి పందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇచ్చారు. కాగా.. భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తి అదే ఫామ్‌హౌస్‌లో రెండు మూడు సార్లు పెద్దఎత్తన కోడిపందాలు, క్యాసినోలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మరోసారి కోడిపందాలు నిర్వహించాడు గబ్బర్ సింగ్. సంక్రాంతి పండగ తర్వాత మిగిలిన కోళ్లను ఫామ్‌హౌస్‌కు తీసుకువచ్చి కోడిపందేలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో చాలామంది బిజినెస్‌మెన్స్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోడిపందాలకు హాజరయ్యారు. దీనిపై పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు చేశారు. అయితే అప్పటికే పలువురు తప్పించుకోగా.. కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న భూపతి రాజు శివకుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో మొత్తం 64 మందిని అరెస్టు చేశారు. పందాలకు వినియోగిస్తున్న రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. ఈ వ్యవహారంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో గేమింగ్ చట్టం, జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం కింద కేసు నమోదు అయ్యాయి. అయితే ఈ ఫామ్‌హౌస్ యజమానిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఉండటంతో ఆయనకు నోటీసులు నోలీసులు ఇవ్వగా, పోచంపల్లి శ్రీనివాస్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.

# గ్రామ పంచాయతీ నిధులు విడుదల చేయకపోతే ఉద్యోగాలు చేయలేం

**- ఎంపీడీఓ, ఎంపీఓలకు వినతి సమర్పించిన కార్యదర్శులు**



పర్వతగిరి/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు నిధుల లేమితో విధులు నిర్వర్తించలేక ఉద్యోగాలు చేయలేమని చెబుతున్నారు. సోమవారం వరంగల్ జిల్లా కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు గూగులోతు యాకూబ్ నాయక్ ఆధ్వర్యంలో పర్వతగిరి ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్ లకు వినతి పత్రం సమర్పించారు. వచ్చేనెల 1వ తేదీ కల్లా గ్రామ పంచాయతీ నిధులు కేటాయించకపోతే ఉద్యోగాలు చేయలేమని వినతిలో పేర్కొన్నారు. నిధులు లేకుండా గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డీజిల్, ట్రాక్టర్ రిపేర్, త్రాగునిటీ పైపుల లీకేజి, మరమ్మత్తు పనులు, గేట్ వాల్, హ్యాండ్ పంపు, మోటర్ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ ఇలా అనేక రకాల సేవలు గ్రామ ప్రజలకు అందించాలంటే ఆర్థిక భారం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి సమర్పించిన వారిలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ అసోసియేట్ అధ్యక్షులు కల్లెపు సదానందం, టీఎన్జీవోస్ జాయింట్ సెక్రటరీ రఘు, ఈసీ మెంబెర్ అశోక్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా జాయింట్ సెక్రటరీ సుమన్, ఆర్గనైసింగ్ సెక్రటరీ కిరణ్, పర్వతగిరి మండల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# కెసిఆర్ పుట్టినరోజున మొక్క నాటిన మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్



ధర్మసాగర్/పిబ్రవరి17(జర్నలిస్ట్ వార్త):ధర్మసాగర్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రం లో సోమవారం టిఆర్ఎస్ నాయకులు హనుమకొండ జిల్లా మాజీ విజిలెన్స్ కమిటీ నెంబర్ కొట్టే ప్రవీణ్ కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన మహా గొప్ప నేత కెసిఆర్ అని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోయిన మహానేత అని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శంగా తీసుకొని యువత ముందు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం టిఆర్ఎస్ నాయకులు పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

## నీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతిక్షణం కృషి చేస్తా

**మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్**

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): మీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతీ క్షణం కృషిచేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ట్విటర్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతి తండ్రీ తమ పిల్లల హీరో అని అంటారు. నా తండ్రి నా ఒక్కడికే కాదు.. తెలంగాణ హీరో కావడం నా అదృష్టం. కల కనడం.. దాని కోసం హద్దులేని నిబద్ధతతో బయలుదేరారు. విమర్శకులను ఎదుర్కోవడం, అది ఎలా నెరవేరుతుందో వారికి గర్వంగా చూపించారు. తెలంగాణ అనే కలను ప్రేమించారు. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా తెలంగాణ సాధించారు. మీరు గర్వంగా మీ కొడుకని పిలుచుకునే వ్యక్తి కావడమే నా లక్ష్యమని కేటీఆర్ తెలిపారు.

# ముస్లిం ఉద్యోగులకు శుభవార్త

హైదరాబాద్,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): ముస్లిం ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులు తమ పని వేళల కంటే గంట ముందే ఇళ్లకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. తమ మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. మార్చి 2 నుంచి మార్చి 31 వరకు ఈ వెసులుబాటు ఉంటుంది. ముస్లిం ఉద్యోగులు తమ విధుల నుండి సా.4 గంటలకే తమ ఇళ్లకు వెళ్లేలా అనుమతి కల్పించారు. ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న ముస్లిం ఉద్యోగులు, టీచర్లు, కాంట్రాక్ట్ వర్కర్లు, ప్రభుత్వ రంగం సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్పొరేషన్‌లలో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని సిఎస్ పేర్కొన్నారు.

# అగ్గికి బూడిదైన లక్నవరం అడవులు



ములుగుఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): గోవిందరావుపేట మండలంలో అతిముఖ్యమైన పర్యాటక కేంద్రంగా ఎప్పుడూ పర్యాటకులతో సందడిగా ఉండే లక్నవరం చెరువు ఒకటి ముఖ్యమైనది. పచ్చని దట్టమైన అడవులు, గుట్టల మధ్య పర్యాటకులను ఆకర్షించే విధంగా నీళ్లతో ఉండే లక్నవరం చెరువు ఉన్న ప్రాంతంలో నిప్పు అంటుకొని మసిగా మారిపోయి అందవిహీనంగా కనబడుతూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతోంది. చెరువు చుట్టూ ఉన్న గుట్టలకు మూడు రోజుల నుండి నిప్పు అంటుకొని 70 శాతం తగలబడ్డాక అధికారులు అప్రమత్తమై నిప్పులను చల్లార్చుతున్నారు. అటవీ ప్రాంతం ఇంతలా తగలబడేదాకా అధికారులు ఏమి చేస్తున్నారనేది పర్యాటకుల మదిలో మెదులుతున్న ప్రశ్న.లక్నవరం అలుగు నుండి తూముల వరకు సుమారు 70 శాతం దాకా నిప్పు అంటుకొని తగలబడిపోతూ ఉంటే నిన్న మొన్నటి నుండి మంటలు ఆర్పుతున్నామని ఫారెస్టు అధికారులు చెబుతున్నారు. పచ్చని అటవీ ప్రాంతం అగ్నికి ఆహుతి కావడం మానవాతీతమ తప్పిదమా లేక ప్రకృతి వైపరీత్యమో తెలియదు. కానీ కాలిపోయిన అడవిని చూస్తుంటే హృదయం ద్రవించిపోతోందని పలువురు పర్యాటకులు వాపోతున్నారు. అడివి తగలబడి పోవడానికి గల కారణాలు తెలుసుకొని తగిన పటిష్ట చర్యలు చేపట్టి మళ్లీ ఇలాంటి దురదృష్టకరన ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను పర్యాటకులు కోరుతున్నారు.

## పూజా కార్యక్రమాలతో సుధీర్ బాబు
# 'జటాధర' ప్రారంభం




నవ దళపతి సుధీర్ బాబు హీరోగా పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న చిత్రం జటాధర. సూపర్ నేచురల్ మైథలాజికల్ జానర్లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం నేడు హైదరాబాదులో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా నిర్మాతలుగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. జటాధర ప్రారంభోత్సవానికి దర్శకుడు హరీష్ శంకర్, మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, దర్శకుడు వెంకీ అట్లూరి, దర్శకుడు మోహన ఇంద్రగంటి, సూపర్ స్టార్ మహేశ్ బాబు వదిన శిల్పా శిరోద్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తం షాట్ కు హరీశ్ శంకర్ క్లాప్ కొట్టారు.జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. అక్కడి నిధిని మాత్రమే కాకుండా ఆలయ చరిత్ర, పురాణా కథల్ని కూడా చూపించబోతోన్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు కారెక్టర్ చాలా భిన్నంగా ఉండబోతోంది. 'జటాధర' యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్టైనర్గా ఆడియెన్స్ ముందుకు రానుంది. థ్రిల్లింగ్, మిస్టరీ అంశాలతో 'జటాధరా'ను ఉత్కంఠభరితంగా ఉండేలా తెరకెక్కిస్తున్నారు. 'జటాధర'లో నిధి కోసం పోరాటం జరుగుతుంది.. కానీ పోరాడాలంటే కొన్ని శాపాల్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆ పోరాటం ఏంటి? ఈ శాపం ఏంటి? అని తెలియాలంటే ఇంకొన్ని నెలలు వేచి చూడాల్సిందే.

## ఓటీటీలో అకట్టుకున్న అమలాపాల్
### టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు




అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్గా కనిపించింది. 2022 డిసెంబర్లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీతంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు. దేవిక (అమలా పాల్) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఓ రోజు స్కూల్లో ఈవెంట్ తర్వాత ఆమె తిరిగి ఇంటికి వెళ్తుండగా మరుసటి రోజు తన శరీరంపై ఉన్న గాయాలు చూసి షాకవుతుంది. అసలు ఆరోజు తనకు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఓ స్టూడెంట్ ఇంటికి వెళ్లగా.. అక్కడ భయంకరమైన నిజం తెలుస్తుంది. తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఎలా పోరాడింది? కట్టుకున్న భర్త వదిలేసినా అత్త ఇచ్చిన ధైర్యంతో జరిగిన అన్యాయంపై ఎలా ఫైట్ చేసింది. ఆ అన్యాయానికి పాల్పడిన నలుగురు స్టూడెంట్స్పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుంది అన్నది కథ.

## తొలి దర్శకత్వంలోనే 100 కోట్ల గ్రాస్ చేసిన డైరెక్టర్



ఇవాళ సినిమాలు సాధించిన కలెక్షన్స్తోనే వాటి సక్సెస్ రేట్ను బేరీజు వేస్తున్నారు. నంబర్ ఆఫ్ డేస్తో సంబంధం లేకుండా ఆడినన్ని రోజులు ఎంత గ్రాస్ వచ్చిందో చెబుతూ, వాటినే పోస్టర్స్ గా వేసి సినిమా సక్సెస్ కు గీటురాయిగా చెప్పుకుంటున్నారు. శనివారం దర్శకుడు బుచ్చిబాబు సానా బర్త్ డే. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడిగా చిత్రసీమలోకి అడుగుపెట్టిన సానా బుచ్చిబాబు 2021లో 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. దీనిని సుకుమార్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవి శంకర్ నిర్మించారు. తెలుగులో తొలి చిత్రంతోనే వంద కోట్ల గ్రాస్ను కలెక్ట్ చేసిన దర్శకుడిగా బుచ్చిబాబు సానా రికార్డ్ సృష్టించారు. సానా బుచ్చిబాబు తెరకెక్కించిన 'ఉప్పెన' చిత్రంతో హీరోగా చిరంజీవి మేనల్లుడు వైష్ణవ్ తేజ్, హీరోయిన్ గా కృతీశెట్టి తెలుగు తెరకు పరిచయం అయ్యారు. తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి హీరోయిన్ తండ్రిగా కీలక పాత్రను చేశారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు. తొలి చిత్రంతోనే గ్రాండ్ విక్టరీని వైష్ణవ్ తేజ్, కృతిశెట్టి, సానా బుచ్చిబాబు అందుకున్నారు. అంతేకాదు... ఈ సినిమా ఆ యేడాది ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపికైంది. ఆ సినిమా తర్వాత ఇటు వైష్ణవ్ తేజ్, అటు కృతి శెట్టి పలు చిత్రాలలో నటించారు. అయితే వీరిద్దరికీ 'ఉప్పెన' తరహా సక్సెస్ మళ్ళీ ఇంతవరకూ దక్కలేదు. 'ఉప్పెన' గ్రాండ్ విక్టరీ తర్వాత ఎన్టీఆర్తో సానా బుచ్చిబాబు సినిమా ఉంటుందంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. అతనితో పలువురు స్టార్ హీరోలు సైతం సినిమాలు చేయడానికి ఆసక్తి చూపించారని అనుకున్నారు. అయితే సానా బుచ్చిబాబు మాత్రం రామ్ చరణ్తో మూవీ చేయడానికి సిద్ధమయ్యారు. ఆ రకంగా ఇప్పుడు రామ్ చరణ్ 16వ చిత్రాన్ని సానా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు.



## పెద్దలమాట చద్దిమూట అంటున్న కంగనా రనౌత్

'పెద్దల మాట చద్ది మూట' అనే విషయం ఇప్పుడు తనకు అర్థం అయిందని బాలీవుడ్ ఫైర్బ్రాండ్ కంగనా రనౌత్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. అంతే కాదు తాజాగా వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. హిమాచల్లోని మనాలిలో కేఫ్ను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా చిన్ననాటి కల 'ది మౌంటెన్ స్టోరీ' హిమాలయాల నడిబొడ్డున వికసించింది. ఈ కేఫ్ కేవలం భోజనం చేసే ఒక ప్రదేశం కాదు.. నా తల్లి వంట గది సువాసనలకు నిలయం" అని రాశారు. ఈ సందర్భంగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనాన్ని, తన మాతృమూర్తి చెప్పిన మాటల్ని గుర్తు చేసుకున్నారు. 'ఒక మహిళగా ఇంటి పనులకు ఎక్కువ సమయం కేటాయించాలని అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. ఊరగాయ, నెయ్యి తయారు చేయడం, కూరగాయలు ఎలా పండించాలో నేర్చుకోమని చెప్పేది. ఆ మాటల్ని పట్టించుకునే దాన్ని కాదు. అమ్మ తెలివితక్కువతనం తో చెబుతుంది అనుకునేదాన్ని. అవి నేర్చుకోవడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదనుకున్నాను. దేశంలోనే చిన్న వయసులో ధనవంతురాలైన మహిళల్లో నేను ఒకదాన్ని అని అనుకునేదాన్ని. కానీ, ఆమె మాటలకు అర్థం ఏంటో ఇప్పుడు అర్థమైంది. నేను కేఫ్ ప్రారంభించాను. మా అమ్మ ఈరోజు ఎంతో సంతోషంగా ఉంది. నేను పరిణతి చెందానని, తెలివైనదాన్ని అయ్యానని అమ్మ భావిస్తోంది. పెద్దల మాట చద్ది మూట.. వారు చెప్పింది వినాలి, పాటించాలి అని ఇప్పుడు అర్థమైంది" అని కంగనా అన్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా కంగనా ఈ బిజినెస్కు శ్రీకారం చుట్టారు.

## మురుగదాస్-శివకార్తికేయన్ 'మదరాసి'





ఇటీవల 'అమరన్' సినిమాతో తమిళ హీరో శివకార్తికేయన్ భారీ హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. సాయిపల్లవి కథానాయికగా నటించిన ఈ మూవీ విడుదలైన అన్ని భాషల్లో హిట్ గా నిలిచింది. ఈ విజయంతో జోరు మీదున్న శివకార్తికేయన్.. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తో కొత్త ప్రాజెక్టును ప్రకటించారు. 'ఎస్కే 23' వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా మేకర్స్ ఓ పవర్ఫుల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈరోజు శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా ఈ గ్లింప్స్ ను విడుదల చేసి, సినిమా టైటిల్ ను కూడా ప్రకటించారు. లక్ష్మీ మూవీస్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'మదరాసి' అనే పవర్ఫుల్ టైటిల్ ను పెట్టారు మేకర్స్. తాజాగా రిలీజైన గ్లింప్స్ లో శివకార్తికేయన్ మునుపెన్నడూ చూడని భయంకరమైన కొత్త లుక్ లో కనిపించారు. సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ అద్భుతమైన విజువల్స్ యాక్షన్ ఎలివేట్ చేయగా, అనిరుధ్ రవిచంద్రన్ బీజీఎం దాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది.

## ఓటీటీలోకి డాకు మహారాజ్..



బాలయ్య బాబు కొత్త సినిమా 'డాకు మహారాజ్' ఓటీటీలోకి వచ్చేస్తోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ లో ఈ నెల 21 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈమేరకు నెట్ ఫ్లిక్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. నందమూరి బాలకృష్ణ – బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన 'డాకు మహారాజ్' జనవరి 12న థియేటర్లలో విడుదలైంది. రికార్డు కలెక్షన్లతో తొలి ఆట నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాతో బాలయ్య బాబు వరుసగా నాలుగో విజయాన్ని అందుకున్నారు. కాగా, సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు అత్యంత భారీ బడ్జెట్తో ఈ సినిమాను నిర్మించారు.ఇందులో బాలకృష్ణ సరసన ప్రగ్యా జైస్వాల్ నటించగా.. శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి, ఊర్వశి రౌతేలా, బాబీ డియోల్లు కీలక పాత్రలు పోషించారు. కాగా ఈ సినిమాకు తమన్ మ్యూజిక్ అందించారు. మరోవైపు, బాలయ్య బాబు ప్రస్తుతం 'అఖండ-2' సినిమా షూటింగ్ లో బిజీబిజీగా గడుపుతున్నారు. అఖండకు సీక్వెల్ గా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది.

## తెలుగు హీరోయిన్లను ప్రోత్సహించకూడదని అనుకున్నాం : నిర్మాత ఎస్కేఎన్



తెలుగు హీరోయిన్లను ఉద్దేశించి నిర్మాత ఎస్కేఎన్ (శ్రీనివాస కుమార్ నాయుడు) చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. తాము తెలుగు రాని హీరోయిన్ లను అభిమానిస్తామని... ఎందుకంటే తెలుగు వచ్చిన అమ్మాయిలను ప్రోత్సహిస్తే ఏమవుతుందో ఈమధ్యనే తమకు అర్థమయిందని ఆయన అన్నారు. ఇక నుంచి తెలుగు అమ్మాయిలను ప్రోత్సహించకూడదని తాను, డైరెక్టర్ సాయిరాజేశ్ నిర్ణయించుకున్నామని చెప్పారు. 'రిటర్న్ ఆఫ్ డ్రాగన్' సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ కు ఎస్కేఎన్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

హీరోయిన్ వైష్ణవి చైతన్య గురించే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని చెప్పుకుంటున్నారు. వైష్ణవిని 'బేబీ' సినిమాతో హీరోయిన్ గా ఎస్కేఎన్ పరిచయం చేశారు. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్న వైష్ణవి... ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డ, ఆనంద్ దేవరకొండల సినిమాల్లో నటిస్తోంది. తమ బ్యానర్ లో ఆమెకు ఎస్కేఎన్ మరో సినిమాను ఆఫర్ చేస్తే... ఆమె అంగీకరించలేదట. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారనే టాక్ నడుస్తోంది. ఆయన వ్యాఖ్యలను కొందరు నెటిజెన్లు తప్పుబడుతున్నారు. తెలుగు హీరోయిన్లు ఎదుగుతున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అంటున్నారు.

# వైజాగ్ లో కింగ్ డమ్ !

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో పాన్ ఇండియాలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇటీవల 'కింగ్ డమ్' అనే టైటిల్ ప్రకటనతోనే అంచనాలు ఒక్కసారిగా తారా స్థాయికి చేరాయి. అప్పటి వరకూ సినిమాపై పెద్దగా బజ్ లేదు టీజర్, టైటిల్ రిలీజ్ తో ఇద్దరు భారీ ఎత్తునే ప్లాన్ చేసారి తేలిపోయింది. 'కింగ్ డమ్' టీజర్ సోషల్ మీడియాని షేక్ చేసింది.

వెండి తెరపై మరో సరికొత్త విజయ్ ని ప్రజెంట్ చేస్తున్నాడని అర్దమవుతుంది. టీజర్ లో కొన్ని సినిమాల కలగలిపినట్లు అనిపించినా బజ్ మాత్రం ఎక్కడా తగ్గలేదు. టీజర్ కి నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. అక్కడే కింగ్ డమ్ సక్సెస్ కనిపిస్తుంది. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తయింది. ఈ నేపథ్యంలో తదుపరి షెడ్యూల్ విశాఖపట్టణంలో ప్లాన్ చేస్తున్నారు.విశాఖ సహా సమీప ప్రాంతాల ఎగ్జోటిక్ లొకేషన్లలో ఈ షెడ్యూల్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇది క్లైమాక్స్ షెడ్యూల్ అని సమాచారం. దాదాపు 20 రోజుల పాటు వైజాగ్ లోనే నిరవధికంగా షూటింగ్ నిర్వహిస్తారని తెలిసింది. యాక్షన్ సన్నివేశాలతో పాటు కీలక సీక్వెన్స్ మరికొన్ని విశాఖలో చిత్రీకరించనున్నారుట. ఇప్పటికే విజయ్ దేవరకొండ వైజాగ్ చేరుకున్నట్లు సమాచారం. వచ్చే వారం నుంచి షెడ్యూల్ మొదలవుతుందని అంటున్నారు .దీనికి సంబంధించి అధికారికంగా విషయం వెల్లడికావాల్సింది. ఇప్పటికే 75 శాతం షూటింగ్ పూర్తయిందంటున్నారు. విశాఖ షెడ్యూల్ తో దాదాపు ముగింపు దశలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ సినిమాకి సంబంధించి గౌతమ్ అండ్ కో పెద్దగా అప్ డేట్స్ ఏమీ అందించని సంగతి తెలిసిందే. మొదటి భాగం %-%కింగ్ డమ్%-% మేలో రిలీజ్ అవుతుందని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

